https://teluguislam.net



# అధ్యాయం–2

## 64–81

## 2–భయభక్తులతో అల్లాహ్ వైపుకు మరలండి

- క్షమాపణ వేడుకొనేవారిని అల్లాహ్ ప్రేమిస్తాడు.
- పశ్చాత్తాపం చెందేవారిని అల్లాహ్ ప్రేమిస్తాడు.
- మన్నింపు మరియు పశ్చాత్తాపం వలన ప్రజలు అనుగ్రహింపబడతారు.
- మన్నింపు మరియు పశ్చాత్తాపం అంగీకరింపబడిన కొందరి మహాత్ముల గాథలు.

https://teluguislam.net



# 2-భయభక్తులతో అల్లాహ్ వైపుకు మరలండి

## క్షమాపణ వేడుకొనేవారిని అల్లాహ్ ప్రేమిస్తాడు:

పశ్చాత్తాపం చెందడానికి ముందు మనిషి అల్లాహ్ వద్ద క్షమాపణ కోరాలి. తరువాత చిత్తశుద్ధితో పశ్చాత్తాపం పడాలి. ఎందుకంటే? అతను చేసిన తప్పును తెలుసుకుంటేనే కదా పశ్చాత్తాపం చెంది తను చేసిన తప్పును మానుకుంటాడు. కనుక క్షమాపణ కోరేవారిని అల్లాహ్ అమితంగా ప్రేమిస్తాడు, అపారంగా క్షమిస్తాడు.

కనుక అల్లాహ్ ఇలా తెలియజేశాడు: ''మీరు క్షమాపణ కోసం మీ ప్రభువును వేడుకోండి. మరి ఆయన వైపుకే మరలండి. నిశ్చయంగా నా ప్రభువు అమిత దయామయుడు, అపార ప్రేమమయుడు.'' [1]

మరొకచోట అల్లాహ్ ఇలా తెలియజేశాడు: ''ఎవరయినా దుష్కార్యానికి పాల్పడి లేదా తనకు తాను అన్యాయం చేసుకుని, ఆ తరువాత క్షమాపణకై అల్లాహ్‌ను అర్థిస్తే, అతడు అల్లాహ్‌ను క్షమాశీలిగా, కృపాశీలిగా పొందుతాడు.'' [2]

మరియు అల్లాహ్ ఇలా తెలియజేశాడు: ''అల్లాహ్ దయానుగ్రహాలే గనక మీపై లేకపోయినట్లయితే (మీ నిర్వాకానికి గాను ఇప్పటికే శిక్ష అవతరించేది). అల్లాహ్ ప్రేమమయుడు, కనికరం కలవాడు. (కాబట్టి సరిపోయింది.)'' [3]

---

[1] (సూరతుల్ హూద్: 90).

[2] (సూరతున్ నిసా: 110).

[3] (సూరతున్ నూర్: 20).

https://teluguislam.net



అంటే: మీ వల్ల జరిగిన ఘోరమ్మైన తప్పిదాన్ని అల్లాహ్ క్షమించటం వల్ల మీరు బ్రతికిపోయారు. ఆయనే గనక మీ చేష్టలపై ఆగ్రహించి ఉంటే మీరేమ్మై ఉండేవారో ఆలోచించండి!?

హజ్రత్ అబూబకర్ (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) చెప్తుండగా ఆయన విన్నట్లు ఇలా తెలియజేశారు: "ఏ మనిషి అయితే తప్పు చేసిన తరువాత అతను వుజూ చేసి, రెండు రకాతులు నమాజు చేసి, తరువాత క్షమాపణకై అల్లాహ్‌ను (పశ్చాత్తాపంతో) అర్థిస్తే, అల్లాహ్ అతడ్ని క్షమిస్తాడు. అని ఖుర్‌ఆన్ ఆయతును ఇలా చదివారు: "తమ ద్వారా ఏదైనా నీతిబాహ్యమ్మైన పని జరిగిపోతే లేదా తమ ఆత్మలకు వారు ఏదైనా ఆన్యాయం చేసుకుంటే వెంటనే అల్లాహ్‌ను తలుచుకొని, తమ పాపాల క్షమాపణకై వేడుకుంటారు. నిజానికి అల్లాహ్ తప్ప పాపాలను క్షమించే వాడెవడున్నాడు? – వారు తమ వల్ల జరిగింది తప్పు అని తెలిసినపుడు దానిపై హటం చెయ్యరు. – తమ ప్రభువు తరఫు నుంచి క్షమాభిక్ష, క్రింది కాలువలు ప్రవహించే స్వర్గవనాలు ప్రతిఫలంగా లభించేది ఇటువంటి వారికే, వాటిలో వారు ఎల్లకాలం ఉంటారు. ఈ సత్కార్యాలు చేసేవారికి లభించే పుణ్యఫలం ఎంత చక్కనిది!" [1]

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను ఇలా విన్నానని హజ్రత్ అనస్ (రజియల్లాహు అన్హు) తెలిపారు;

**అల్లాహ్ అంటాడు:** "ఓ ఆదం పుత్రుడా! నీవు నన్ను ప్రార్థిస్తూ ఉన్నంతకాలం, నా మీద ఆశతో ఉన్నంతకాలం నీవు ఎట్టి పరిస్థితుల్లో ఉన్నా నాకు ఫర్వాలేదు. నేను నిన్ను క్షమిస్తూ ఉంటాను.

---

[1] (సూరతు అల ఇమ్రాన్:135–136,– అబూదావూద్: 1521, తిర్మిజీ: 3006).

https://teluguislam.net



**ఓ ఆదం పుత్రుడా!** నీ పాపాలు ఆకాశాన్ని అంటుకుంటున్నా ఫర్వాలేదు. నువ్వు క్షమాభిక్షకై నన్ను వేడుకుంటే నేను నిన్ను క్షమిస్తాను.

**ఓ ఆదం పుత్రుడా!** నువ్వు నాతోపాటు మరెవరినీ సాటిగా నిలబెట్టని స్థితిలో భూమి నిండా పాపాలు తీసుకొని నా దగ్గరకి వస్తే నేను కూడా భూమి నిండా క్షమాపణలు తీసుకొని వచ్చి నిన్ను కలుస్తాను.'' [1]

హజ్రత్ అబూ హురైరా (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)గారు అల్లాహ్ ప్రవచించాడని ఇలా తెలియజేశారు: ఒక వ్యక్తి పాపానికి గురికాబడిన తరువాత: **'ఓ అల్లాహ్! నా పాపాన్ని క్షమించు'** అని వేడుకుంటే;

**దానికి బదులుగా అల్లాహ్:** 'నా దాసుడు తప్పు చేసినప్పటికీ తనను క్షమించే ప్రభువు ఒకడు ఉన్నాడనీ, ఆయన తనను ఆ పాపం విషయమై నిలదీయగలడన్న విషయాన్ని మాత్రం మర్చిపోలేదు' అని అంటాడు.

తరువాత ఆ దాసుడు మళ్ళీ తప్పు చేసి: **'ప్రభూ! నా పాపాన్ని క్షమించు'** అని వేడుకుంటాడు.

దానికి బదులుగా అల్లాహ్: 'నా దాసుడు తప్పు చేసినప్పటికీ తనను క్షమించే ప్రభువు ఒకడు ఉన్నాడనీ, ఆయన తనను ఆ పాపం విషయమై నిలదీయగలడన్న విషయాన్ని మాత్రం మర్చిపోలేదు' అని అంటాడు.

తరువాత ఆ దాసుడు మళ్ళీ తప్పు చేసి: **'ప్రభూ! నా పాపాన్ని క్షమించు'** అని వేడుకుంటాడు.

**దానికి బదులుగా అల్లాహ్:** 'నా దాసుడు తప్పు చేసినప్పటికీ తనను క్షమించే ప్రభువు ఒకడు ఉన్నాడనీ, ఆయన తనను ఆ పాపం విషయమై

---

[1] (తిర్మిజీ: 3540).

https://teluguislam.net



నిలదీయగలడన్న విషయాన్ని మాత్రం మర్చిపోలేదు, కనుక **‘నేను నా దాసుడ్ని క్షమించేశాను. ఇతను ఇక తన ఇష్టం వచ్చినట్లు చేసుకోవచ్చు’** అని అంటాడు. [1]

హజ్రత్ అబూ హురైరా (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు: ‘‘కొందరు అల్లాహ్ దూతలు అల్లాహ్ నామస్మరణ చేసే(దాసులను)వారిని అన్వేషిస్తూ ఉంటారు.

**అల్లాహ్:** వారితో తనకు వారికంటే ఎక్కువగా తెలిసినప్పటికీ ఇలా అడుగుతాడు: ‘నా దాసులు ఏమంటున్నారు?’

**అల్లాహ్ దూతలు:** ‘వారు నరకం నుండి నీ శరణు కోరుతున్నారు.’

**అల్లాహ్:** ‘మరి వారు నరకాన్ని ఎప్పుడైనా చూసారా?’

**అల్లాహ్ దూతలు:** ‘లేదు. ప్రభూ! వారు సత్యంగా నరకాన్ని చూడనేలేదు.’

**అల్లాహ్:** ‘ఒక వేళ వారు నరకాన్ని చూసిఉంటే వారి పరిస్థితి ఎలా ఉంటుంది?’

**అల్లాహ్ దూతలు:** ‘వారు ఒకవేళ నరకాన్ని చూసిఉంటే! దాని బారినుండి మరింత దూరం పరుగెత్తుతారు. దానికి మరింత ఎక్కువగా భయపడతారు.’

**అల్లాహ్:** ‘సరే, మీరంతా సాక్ష్యం ఉండండీ! నేను వారిని క్షమిస్తున్నాను’ అని అంటాడు. [2]

హజ్రత్ అబూ హురైరా (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు:

---

[1] (ముస్లిం:4953). తనకు ఇష్టం వచ్చినట్లు చేసుకోవచ్చంటే అర్థం: ‘‘అతను తప్పులు చేస్తూ తిరిగి పశ్చాత్తాపపడుతూ ఉన్నంతకాలం నేను అతన్ని క్షమిస్తూనే ఉంటాను. ఎందుకంటే? పశ్చాత్తాపం పూర్వపు పాపాలన్నిటినీ తుడిచి పెట్టేస్తుంది’’.

[2] (బుఖారీ: 5929, ముస్లిం4854).

https://teluguislam.net



“ఎవరి చేతిలోనయితే నా ప్రాణముందో ఆయన సాక్షిగా! చెబుతున్నాను. ఒక వేళ మీరు పాపాలు చేయకపోతే అల్లాహ్ మిమ్మల్ని తొలగించి (మీ స్థానంలో) ఇతరుల్ని తీసుకొస్తాడు. వారు పాపాలు చేసి తమకు క్షమాభిక్షపెట్టమని అల్లాహ్‌ను వేడుకుంటారు. ఆ తరువాత అల్లాహ్ వారిని క్షమిస్తాడు.”[1]

## పశ్చాత్తాపం చెందేవారిని అల్లాహ్ ప్రేమిస్తాడు:

చిన్న పాపాలకు లేక పెద్ద పాపాలకు గురికాబడిన ప్రతి మనిషి అల్లాహ్ యందు తప్పకుండా నిష్కల్మషమైన పశ్చాత్తాపం చెందాలి. ప్రతి దైవభీతి కలిగిన వ్యక్తి పశ్చాత్తాపం కారణంగా అల్లాహ్ ప్రేమను, అభీష్టాన్ని పొందుతారు.

కనుక అల్లాహ్ ఇలా తెలియజేశాడు: “అల్లాహ్ పశ్చాత్తాపపడేవారిని, పారిశుద్ధ్యాన్ని అవలంభించేవారిని ఇష్టపడతాడు.” [2]

మరియు అల్లాహ్ ఇలా తెలియజేశాడు: ఓ విశ్వాసులారా! అల్లాహ్ వైపు పశ్చాత్తాపంతో మరలండి – నిష్కల్మషమైన పశ్చాత్తాపభావంతో! మీ ప్రభువు మీ పాపాలను మీ నుండి దూరం చేయవచ్చు. క్రింద సెలయేళ్లు ప్రవహించే (స్వర్గ) వనాలలో మీకు ప్రవేశం కల్పించవచ్చు. ఆ రోజు అల్లాహ్ ప్రవక్తనూ, అతని వెంటనున్న విశ్వాసులను అవమాన పరచడు. వారి కాంతి వారి ముందు, వారి కుడి వైపూ పరుగెడుతూ

---

[1] (ముస్లిం: 4854). అంటే అల్లాహ్ పాపాలు చేయటాన్ని ప్రేమిస్తాడని దీని భావం ఎంతమాత్రం కాదు. తప్పు చేసిన తరువాత మానవుడు పశ్చాత్తాపభావంతో తన ప్రభువు వైపునకు మరులుతాడే.. ఆ మలుపునే ఆయన ఎంతగానో యిష్టపడతాడు అన్న విషయాన్ని మనం గ్రహించాలి.

[2] (సూరతుల్ బఖరా: 222).

https://teluguislam.net



ఉంటుంది. అప్పుడు వారిలా వేడుకుంటూ ఉంటారు. **''మా ప్రభూ! మా కాంతిని మా కొరకు పరిపూర్ణం గావించు. మమ్మల్ని క్షమించు. నిశ్చయంగా నీవు అన్నింటిపై అధికారం కలవాడవు.''** [1]

**నిష్కల్మషమైన లేక నిజమైన పశ్చాత్తాపం అంటే ఇది:**

1) మనిషి తాను చేసిన ఏ పాపం పట్ల పశ్చాత్తాపం చెందుతాడో దాన్ని త్యజించాలి.

2) ఆ తప్పుపై అల్లాహ్ సమక్షంలో సిగ్గుతో కుమిలిపోవాలి.

3) ఇకమీదట ఎన్నడూ దానిని తిరిగి చేయనని సంకల్పించుకోవాలి.

తాను చేసిన తప్పు మానవహక్కులకు సంబంధించినదైతే – **ఉదాహరణకు:** ఎవరి హక్కునయినా తాను కబళించి ఉంటే, దాన్ని తిరిగి ఇచ్చి వేయాలి. తాను దౌర్జన్యం చేసిన వారికి క్షమాపణ చెప్పాలి. కేవలం ముఖం మీద లెంపలేసుకున్నంత మాత్రాన ఒరిగేదేమి ఉండదు. [2]

ఇతరుల దగ్గర నుండి డబ్బు రుణంగా తీసుకొని ఉంటే దానిని తిరిగి ఇవ్వాలి. ఒక వేళ ఆ రుణాన్ని తిరిగి ఇవ్వలేని పక్షంలో అతనితో రుణ భారాన్ని క్షమించవలసిందిగా రుణ సహాయం చేసినవారితో కోరాలి. ఒకవేళ రుణగ్రస్తుడు మరణించి నట్లయితే వారి బంధువులకు ఆ రుణాన్ని చెల్లించాలి. వారు కూడా లేకపోతే ఆ డబ్బును బీదవారికి దానంగా ఇవ్వాలి. అలా చేయలేని పక్షంలో పుణ్యాకార్యాల కొరకు అధికంగా శ్రమించండి. ఎందుకంటే పశ్చాత్తాపం అనేది తప్పనిసరి ఆచారం. దాని నుండి ఎవ్వరికీ మినహాయింపు లేదు.

---

[1] (సూరతు తహ్రీమ్:8).

[2] (అహ్సనుల్ బయాన్ తెలుగు: 2491).

https://teluguislam.net



నిష్కల్మషమైన పశ్చాత్తాపం గురించి ఖుర్‌ఆన్ మరియు హదీసులలో అనేక చోట్ల దాని విశిష్ఠత గురించి తెలియజేయటం జరిగింది. కనుక అల్లాహ్ ఇలా తెలియజేశాడు: ''మీరు క్షమాపణ కోసం మీ ప్రభువును వేడుకోండి. మరి ఆయన వైపుకే (పశ్చాత్తాపంతో) మరలండి. నిశ్చయంగా నా ప్రభువు అమిత దయామయుడు, అపార ప్రేమమయుడు.''[1]

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) సేవకులు, హ॥జ్రత్ అబూ హమ్జా అనస్ బిన్ మాలిక్ అన్సారీ (రజియల్లాహు అన్హు) కథనం ప్రకారం; ఆయన (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రబోధించారు: ''తన దాసుడు పాపాలపై పశ్చాత్తాప పడినందుకు ఎడారి ప్రదేశంలో ఒంటెను పోగొట్టుకొని తిరిగి పొందిన వ్యక్తి సంతోషించడం కన్నా ఎక్కువగా అల్లాహ్ సంతోషిస్తాడు.[2]

హ॥జ్రత్ అబూ మూసా అబ్దుల్లాహ్ బిన్ ఖైస్ అష్‌అరీ (రజియల్లాహు అన్హు) కథనం ప్రకారం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు: ''పగటిపూట పాపం చేసినవాడు రాత్రికి పశ్చాత్తాపం చెందాలని అల్లాహ్ రాత్రివేళ తన చేయిని చాపుతాడు.

అలాగే రాత్రి వేళ పాపం చేసినవాడు పగలు పశ్చాత్తాపం చెందుతాడని అల్లాహ్ పగటిపూట తన చేయిని చాచి ఉంచుతాడు. (ఈ పరంపర) సూర్యుడు పడమటి దిక్కు నుండి ఉదయించే (ప్రళయం) వరకూ కొనసాగుతూనే ఉంటుంది.[3]

---

[1] (సూరతు హూద్:90).

[2] (బుఖారీ:5834, ముస్లిం:4927).

[3] (ముస్లిం:4954).

https://teluguislam.net



హజ్రత్ అబూ హురైరా (రజియల్లాహు అన్హు) కథనం; ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు: ‘‘సూర్యుడు పడమటి దిక్కు నుంచి ఉదయించక మునుపే తన పాపాలపై పశ్చాత్తాపం చెందేవాని పశ్చాత్తాపాన్ని అల్లాహ్ సమ్మతించి ఆమోదిస్తాడు.’’ [1]

హజ్రత్ సఫ్వాన్ బిన్ అస్సాల్ (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు: ‘‘నిశ్చయంగా పడమటి దిక్కున ఒక ద్వారం ఉన్నది. దాని వెడల్పులో ఒక రౌతు నలభై లేక డెబ్భై సంవత్సరాలు ప్రయాణించగల దూరం ఉంటుంది. పశ్చాత్తాపం చెందేవారి కోసం అల్లాహ్ భూమ్యాకాశాలను పుట్టించిన రోజు నుండే దానిని తెరిచి ఉంచాడు. సూర్యుడు పడమటి దిశ నుండి ఉదయించే వరకూ ఆ ద్వారాన్ని మూయడు.’’ [2]

హజ్రత్ అనస్ (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు: ‘‘ఆదాం (మనిషి) సంతతికి చెందిన ప్రతి వ్యక్తి పాపాలకు గురికాబడతారు. వారిలో అందరికంటే గొప్ప పాపి పశ్చాత్తాపం చెందేవారు.’’ [3]

## మన్నింపు మరియు పశ్చాత్తాపం వలన ప్రజలు అనుగ్రహింపబడతారు:

అల్లాహ్ యందు మన్నింపు కోరడం వల్ల పరియు పశ్చాత్తాపం చెందటం వల్ల ఆయన ప్రసన్నుడవటమే కాకుండా మరెన్నో అనుగ్రహాలు

[1] (ముస్లిం:4872).
[2] (అహ్మద్:17401, తిర్మిజీ, అత్తర్గీబ్ వత్తర్హీబ్, హదీస్ హసన్: 3137).
[3] (తిర్మిజీ:2499, ఇబ్ను మాజా:4251).

https://teluguislam.net



కూడా ఇహపరాలలో ప్రసాదిస్తాడు. మన పాపాలను క్షమిస్తాడు, స్వర్గాన్ని ప్రసాదిస్తాడు, శక్తి మరియు మనస్థయిర్యాన్ని పెంచుతాడు. మన జీవితాలలో వృద్ధిని ప్రసాదిస్తాడు. కష్టాలను దూరం చేస్తాడు, ఆపదల నుండి కాపాడుతాడు, ధారాపాతంగా వర్షాన్ని కురిపిస్తాడు, ఉపాధిని అనుగ్రహిస్తాడు మరియు సంతానాన్ని ప్రసాదిస్తాడు.

కనుక అల్లాహ్ ఇలా తెలియజేశాడు: ‘‘నేనిలా అన్నాను – క్షమాపణకై మీ ప్రభువును వేడుకోండి. నిశ్చయంగా ఆయన అమితంగా క్షమించేవాడు. – ఆయన ఆకాశం నుంచి మీపై ధారాపాతంగా వర్షం కురిపిస్తాడు. – మీ సిరిసంపదల్లోనూ, పుత్ర సంతతిలోనూ పురోభివృద్ధిని వొసగుతాడు. మీ కొరకు తోటల్ని ఉత్పన్నం చేస్తాడు. ఇంకా మీ కోసం కాలువలను ప్రవహింప జేస్తాడు.’’ [1]

హ్రజత్ ఇబ్నె అబ్బాస్ (రజియల్లాహు అన్హు) కథనం ప్రకారం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రభోధించారు: ‘‘ఎవరైతే క్షమాభిక్ష వేడుకోవటాన్ని నిత్యకృత్యంగా చేసుకుంటాడో అల్లాహ్ అతన్ని అన్ని రకాల ఇరకాటాల నుంచి బయటపడే మార్గాలను సృష్టిస్తాడు. అన్ని రకాల దుఃఖాల నుంచి విముక్తిని ప్రసాదిస్తాడు. అతను ఊహించని చోటు నుంచి అతనికి ఉపాధిని ప్రసాదిస్తాడు.’’ [2]

అల్లాహ్ ఇలా తెలియజేశాడు: ‘‘ఇంకా మీరు మీ తప్పుల మన్నింపు కోసం మీ ప్రభువును వేడుకోండి. తర్వాత పశ్చాత్తాపంతో ఆయన వైపుకే మరలండి. ఒక నిర్థారిత కాలం వరకూ ఆయన మీకు మంచి (జీవన)

---

[1] (సూరతు నూహ్:10–12).

[2] (ఇబ్ను మాజా:3819, అబూదావూద్:1518).

https://teluguislam.net



సామగ్రిని సమకూరుస్తాడు. ఎక్కువగా ఆచరణ చేసే ప్రతి ఒక్కరికీ ఎక్కువ పుణ్యఫలం ప్రసాదిస్తాడు...'' [1]

మరొకచోట ఇలా తెలియజేశాడు: ''ఓ నా జాతివారలారా! మీ పోషకుని (అల్లాహ్) సమక్షంలో మీ తప్పుల మన్నింపుకై ప్రార్థించండి. ఆయన సన్నిధిలో పశ్చాత్తాపం చెందండి. ఆయన మీపై (ఆకాశం నుండి) ధారాపాతంగా వర్షం కురిపిస్తాడు. మీకున్న బలిమికి మరింత శక్తినీ, బలాన్నీ చేకూరుస్తాడు. మీరు మాత్రం అపరాధులుగా తిరిగి పోకండి.'' [2]

హజ్రత్ హసన్ బస్రీ (రహ) గురించి ఈ విధంగా అనబడింది: ఎవరో ఒక వ్యక్తి ఆయన దగ్గరకు వచ్చి కరువు కాటకాల గురించి బాధతో చెప్పుకోగా 'ప్రభువును క్షమాపణ కోరుకోండి' అని ఆయన ఉపదేశించారు.

మరొక వ్యక్తి వచ్చి దారిద్ర్యం గురించి ఫిర్యాదు చేసుకున్నాడు. అతనికి కూడా ''క్షమాభిక్షకై అల్లాహ్‌ను వేడుకోండి'' అని ఆయన బోధపరిచారు.

ఒక వ్యక్తి వచ్చి తన తోట ఎండిపోయిందని వాపోయాడు. ఆయన అతనికి కూడా ఆ సలహా ఇచ్చారు.

ఇంకొక వ్యక్తి కూడా వచ్చి తనకు సంతానప్రాప్తి లేదని చెప్పుకోగా, అతనికి కూడా ఆదే చికిత్స ప్రతిపాదించారు.

తమరు ప్రతి ఒక్కరికీ ఒకే మందు (క్షమాభిక్ష మందు) ఇస్తున్నారేమిటీ అని ఎవరో ప్రశ్నిస్తే, అప్పుడాయన ఇలా అన్నారు: 'ఈ సమస్యలన్నింటికీ అల్లాహ్ చూపిన పరిష్కారం ఇదే.' [3]

---

[1] (సూరతు హూద్:3).

[2] (సూరతు హూద్: 52).

[3] (ఐసరుత్తఫాసీర్, అహ్‌సనుల్ బయాన్ తెలుగు;పేజీ: 2547).

https://teluguislam.net



## మన్నింపు మరియు పశ్చాత్తాపం అంగీకరింపబడిన కొందరి మహాత్ముల గాథలు:

చిత్త శుద్ధితో పశ్చాత్తాప పడాలేగాని అల్లాహ్ ప్రతి ఒక్కరి పశ్చాత్తాపాన్నీ ఆమోదిస్తాడు. మరియు పరమ దుర్మార్గుల పెద్ద పెద్ద తప్పులను సహితం తుడిచివేస్తాడు. మరియు తన కారుణ్య ఛాయలో చోటును ప్రసాదిస్తాడు.

ఒకసారి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు: 'మీకు పూర్వం ఒక వ్యక్తి ఉండేవాడు. అతను తొంభై తొమ్మిది మందిని హత్యలు చేశాడు.'

తరువాత (తన పాపాల పరిహారం) కొరకై ఈ భూమండలంపై అందరికంటే గొప్ప జ్ఞాని ఎవరని అన్వేషించాడు. చివరికి ఒక 'ఆబిద్' (దేవుని సేవలో నిమగ్నమైన వ్యక్తి) గురించి తెలుపడం జరిగింది.

**తరువాత ఆ 'ఆబిద్' వద్దకు వెళ్ళి:** 'నేను తొంబైతొమ్మిది మందికి హత్యలు చేశాను. నా పాపాలకు ప్రాయశ్చిత్తం ఉందా?' అని అడిగాడు.

**దానికి అతను:** 'లేదు' అని సమాధానమిచ్చాడు. అంతటితో ఆ 'ఆబిద్'ని కూడా హత్య చేసి వంద పూర్తి చేశాడు.

**ఆ తరువాత** (తన పాపాల పరిహారం) కొరకై ఈ భూమండలంపై అందరికంటే గొప్ప జ్ఞాని ఎవరైనా లేక పోతారా! అని మరలా అన్వేషించాడు.

**అప్పుడు ఒక 'ఆలిమ్'** (ధర్మ జ్ఞానం కలిగిన పండితులు) గురించి తెలుపడం జరిగింది.

https://teluguislam.net



**తరువాత ఆ 'ఆలిమ్' వద్దకు వెళ్ళి:** 'నేను వంద మందిని హత్య చేశాను. నా పాపాలకు ప్రాయశ్చితం ఉందా?' అని అడిగాడు.

**దానికి అతను:** 'ఉందీ' అని చెప్పి, ఇతనికీ – ఇతని పశ్చాత్తాపానికి అడ్డురాగలవాడెవడు? అంటూ 'నువ్వు ఫలానా చోటికి వెళ్ళు. అక్కడ కొంత మంది అల్లాహ్ ఆరాధనలో నిమగ్నులై ఉన్నారు. నీవు కూడా వారితో కలిసి అల్లాహ్‌ను ఆరాధించు. తరువాత ఇంకెప్పుడూ నీ ఊరికి తిరిగి రాకు. అది పాపిష్టి నేల' అని చెప్పి సాగనంపాడు.

**ఆ వ్యక్తి** అక్కడనుండి (ఆ ఊరుకై) బయలుదేరాడు. ఆ ఊరుకు సగం దూరం వెళ్ళేసరికి అతనికి చావు వచ్చింది.

**ఆ ఆత్మను తీసుకెళ్ళే** కారుణ్య దూతలు మరియు శిక్షించే దూతలు వచ్చారు. వారిద్దరి మధ్య సంభాషణ జరిగింది:

**కారుణ్యదూతలు:** 'ఇతను చిత్తశుద్ధితో హృదయపూర్వకంగా పశ్చాత్తాపం చెంది అల్లాహ్ వైపుకు మరలాడు' అని అన్నారు.

**శిక్షించేదూతలు:** 'ఇతను జీవితంలో ఒక్క మంచిపనైనా చేయలేదు' అని అన్నారు.

**చివరికి ఒక దైవదూత** మనిషి రూపంలో అక్కడికి చేరుకున్నాడు. ఇరుపక్షాల దూతలు ఆ వ్యక్తి మధ్యవర్తిత్వాన్ని అంగీకరించారు.

**అప్పుడతను:** 'ఈ రెండు ఊళ్ల మధ్యనున్న దూరాన్ని కొలవండి (అతని శవం) ఏ ఊరు దగ్గరగా ఉందో తదనుగుణంగానే అతనితో వ్యవహరించండి' అని తీర్పు చేశాడు. ఆ తరువాత కొలిచి చూస్తే ఆ వ్యక్తి (ఆరాధనకై) పోదలచుకున్న ఊరు (ఒక జేనుడు) దగ్గర పడింది.

https://teluguislam.net



**దాంతో కారుణ్యదూతలు:** ‘అతణ్ణి తమ ఆధీనంలోకి తీసుకున్నారు.’[1]

ఒక సారి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) సన్నిధికి ఒక స్త్రీ వ్యభిచరించిన కారణంగా గర్భవతయ్యి వచ్చింది,తరువాత:

‘ఓ ప్రవక్తా! (సల్లల్లాహు అలైహి వసల్లం) నేను శిక్షార్హమైన తప్పు చేశాను. కనుక నాకు ఆ శిక్ష విధించండి’ అని విన్నపం చేసింది.

తరువాత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆమె వలీ (అతి దగ్గర బంధువు)ని పిలిపించి:

**‘ఈమె పట్ల మంచిగా మెలుగు. ప్రసవా నంతరం ఈమెను నా వద్దకు తీసుకురా’** అని ఆదేశించారు.

అలాగే ఆమెను ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్దకు తీసుకొని వచ్చారు.

తరువాత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం): ‘ఆమెను ఆమె బట్టలతోనే గట్టిగా చుట్టి బంధించమ’ని ఆజ్ఞాపించారు.

ఆ తరువాత వారి ఆజ్ఞ ప్రకారం ఆమెపై రాళ్లు రువ్వడం (హతమార్చడం) జరిగింది. తరువాత  జనాజా నమాజు చేయించారు.

దీనిపై హజ్రత్ ఉమర్(రజియల్లాహు అన్హు): ‘దైవప్రవక్తా! మీరు ఈ జారణికి జనాజా నమాజు చేయిస్తారా?’ అని అభ్యంతరం వ్యక్తం చేశారు.

దానికి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం): ఈమె పడిన పశ్చాత్తాపం ఎంత గొప్పదంటే! **‘ఈమె పశ్చాత్తాపాన్ని మదీనాలోని డెబ్భై మందికి పంచినా అది వారి (పాపాల మన్నింపు)కి సరిపోతుంది. దైవ**

[1] (బుఖారీ:3211, ముస్లిం:4967).

https://teluguislam.net



**ప్రసన్నత కోసం ఈమె తన ప్రాణాన్ని సైతం (లెక్క చెయ్యకుండా) త్యాగం చేసిందంటే ఇంతకన్నా ఘనకార్యం ఇంకేముంటుంది?'** అని అన్నారు.[1]

ఒక రోజు మాయిజ్ బిన్ మాలిక్ (రజియల్లాహు అన్హు) గారు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్దకు వచ్చి: ''ఓ దైవప్రవక్తా! నన్ను పరిశుద్ధపరచండి'' అని అన్నారు.

దానికి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు: అయ్యో నీకేమైనది! 'నీవెళ్ళి అల్లాహ్‌తో క్షమాపణలు కోరుకో మరియు పశ్చాత్తాపం చెందు' అని అన్నారు.

కొంత కాలానికి తిరిగి వెళ్ళిపోయారు. తరువాత మరలా ఆయన (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్దకు వచ్చి: **'ఓ దైవప్రవక్తా! నన్ను పరిశుద్ధపరచండి'** అని అన్నారు.

దానికి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు: అయ్యో నీకేమైనది! 'నీవెళ్ళి అల్లాహ్‌తో క్షమాపణలు కోరుకో మరియు పశ్చాత్తాపం చెందు' అని అన్నారు.

కొంత కాలానికి తిరిగి వెళ్ళిపోయారు. తరువాత మరలా ఆయన వద్దకు వచ్చి: **'ఓ దైవప్రవక్తా! నన్ను పరిశుద్ధపరచండి'** అని అన్నారు.

దానికి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు మళ్ళీ అలాగే జవాబు ఇచ్చారు.

తరువాత అతను నాల్గవసారి వచ్చినప్పుడు, అతనితో ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం): **'ఏ విషయంలో నీకు పరిశుద్ధునిగా చేయాలి'** అని అడిగారు.

[1] (ముస్లిం:3209).

https://teluguislam.net



దానికి అతను: **‘వ్యభిచరించిన పాపం నుండి’** అని అన్నారు.

తరువాత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం): **‘ఇతనికేమైన పిచ్చిపట్టిందా?’** అని విచారించారు.

దానికి జవాబుగా: **‘అతనికి పిచ్చి లేదు’** అని చెప్పడం జరిగింది.

తరువాత ఆయన: **‘ఇతనేమైన మద్యం సేవించాడా?’** అని విచారించారు.

అప్పుడు ఒక వ్యక్తి అతని వద్దకు పోయి మద్యం దుర్వాసన వస్తున్నదా లేదా అని విచారిస్తే, ఆ దుర్వాసన కూడా అతని వద్ద రావడం లేదు.

చివరికి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అతనితో: **‘నీవు వ్యభిచరించావా?’** అని అడిగారు.

అతను: **‘అవును’** అని అన్నారు.

తరువాత అతనిపై రాళ్లు రువ్వడం జరిగింది. (హత మార్చడం జరిగింది.)

తరువాత ప్రజలు అతని గురించి రకరకాలుగా మాట్లాడుకుంటూ రెండు వర్గాలుగా మారిపోయారు.

వారిలో ఒక వర్గం: **‘అతను నాశనమయ్యాడు అతని పాపమే అతనికి చుట్టుకున్నది.’**

మరొక వర్గం వారు: **‘మాయిజ్ పశ్చాత్తాపం కంటే గొప్ప పశ్చాత్తాపం ఏది లేదు’** ఎందుకంటే? ‘ఆయన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్దకు వచ్చి తన చేతిని ఆయన చేతిలో ఉంచి నన్ను రాళ్ళతో చంపమనీ కోరుకున్నాడు.’ అని మాట్లాడుకుంటూ రెండు రోజులు లేక మూడు రోజులు గడిచిపోయాయి.

https://teluguislam.net



తరువాత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి వద్దకు వారు సమావేశమై ఉండగా వచ్చి వారికి సలామ్ చేసి, వారి సమావేశంలో కూర్చున్నారు.

తరువాత ఆయన (సల్లల్లాహు అలైహి వసల్లం) వారితో: **'మాయిజ్ బిన్ మాలిక్ కొరకై మన్నింపు దుఆ చేయవలసిందిగా'** ఆజ్ఞాపించారు.

అప్పుడు వారంతా: 'మాయిజ్ బిన్ మాలిక్ గారికి అల్లాహ్ మన్నించుగాక' అని దుఆ చేశారు.

ఆ తరువాత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) : **'నిశ్చయంగా అతను చెందిన పశ్చాత్తాపం ఎంత గొప్పదంటే? ఆ పశ్చాత్తాపం ఒక సమూహం వారికి పంచినా అది వారి (పాపాల మన్నింపు)కి సరిపోతుంది'** అని అన్నారు.[1]

బషీర్ బిన్ ముహాజిర్ (రజియల్లాహు అన్హు) కథనం; ఒక సారి నేను ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్ద కూర్చుని ఉండగా, ఆయన సన్నిధికి 'గామిదీ' వంశానికి చెందిన ఒక స్త్రీ వచ్చింది.

**తరువాత ఆమె:** యా నబియ్యల్లాహ్! **'నేను వ్యభిచార పాపానికి గురికాబడితిని, మీరు నన్ను పరిశుద్ధపర్చండి'** అని అన్నది.

**దానికి ప్రవక్త ముహమ్మద్** (సల్లల్లాహు అలైహి వసల్లం): 'ఆమెను తిరిగి పంపించేశారు.'

మరసటి రోజు మరలా ఆయన(స) వద్దకు వచ్చి, తాను వ్యభిచరించినట్లు (స్వయంగా) ఒప్పుకున్నది. మరియు ఆమె: 'యా నబియ్యల్లాహ్! మీరు

---

[1] (ముస్లిం:3208).

https://teluguislam.net



నన్ను పరిశుద్ధపర్చండి. మీరు మాయిజ్ బిన్ మాలిక్ (రజియల్లాహు అన్హు) గారికి త్రిప్పుకున్నట్లు నన్ను కూడా త్రిప్పుకుంటారేమో!

'అల్లాహ్ సాక్షిగా! ఇప్పుడు నేను (వ్యభిచరించిన కారణంగా) కడుపుతో ఉన్నాను' అని అన్నది.

**తరువాత ప్రవక్త ముహమ్మద్** (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆమెను: **'ప్రసవానంతరం తరువాత రమ్మనీ'** ఆదేశించారు.

ప్రసవించిన తరువాత ఆమె చంటి బిడ్డతో సహా తిరిగి వచ్చి: **'ఓ ప్రవక్తా! ఇదిగో నాకు పుట్టిన బిడ్డ'** అని అన్నది.

**ఆ తరువాత ప్రవక్త ముహమ్మద్** (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆమెతో: 'ఈ చంటిబిడ్డను నీ పాలు వదిలే(సమయం) వరకు పాలు పట్టుమనీ' తిరిగి పంపించేశారు.

**తరువాత ఆమె తిరిగి:** 'ఆ బాబు తన పాలు త్రాగడం వదిలిన తరువాత తన చేతితో రొట్టెముక్కను (తింటుండగా)' ప్రవక్త గారి సమక్షంలో హాజరయింది.

**తరువాత:** 'యా నబియ్యల్లాహ్! ఇదిగో నా అబ్బాయి పాలు (త్రాగడం) వదిలేశాడు' అని చెప్పింది.

**అప్పుడు ప్రవక్త ముహమ్మద్** (సల్లల్లాహు అలైహి వసల్లం): ఆ అబ్బాయిని ఒక ముస్లిం వ్యక్తికి అప్పగించవలసింగా ఆదేశించారు.

చివరికి ఆమె కొరకు ఒక గుంత త్రవ్వి ఆమె రొమ్ము వరకు పాతి పెట్టి, ఆమెపై రాళ్ళు రువ్వవలసిందిగా ఆజ్ఞాపించారు.

https://teluguislam.net



ఆ తరువాత హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజియల్లాహు అన్హు) ఆమె తలపై ఒక రాయి రువ్వగా, రక్తం ఝుర్రుమని ఎగిరి హజ్రత్ ఖాలిద్ ముహంపై పడింది. దాని కారణంగా ఆయన (ఖాలిద్) ఆమెను దూషించారు.

ఆ విషయాన్ని గమనించిన ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం):

**ఓ ఖాలిద్! అలా దూషించకూ!** ఎవరి చేతిలో నా ప్రాణముందో అతని సాక్షిగా! **'ఈమె పడిన పశ్చాత్తాపం గనక టాక్సరూపంలో (అన్యాయంగా) డబ్బు కాజేసే ఒక వ్యక్తి (ఘోరాతి ఘోరమైన పాపిష్టి) కూడా పశ్చాత్తాపం చెందితే, అల్లాహ్ అతడ్ని కూడా మన్నించివేస్తాడు.'** తరువాత ఆమె కొరకు జనాజా నమాజు చేశారు. మరియు ఆమెను ఖననం చేశారు.' [1]

[1] (ముస్లిం:3207).